క్లుప్తంగా

పశ్చిమలో పోస్టల్ బ్యాలెట్ వినియోగం



ఓటు వినియోగించుకుంటున్న ఉద్యోగి

కంచరపాలెం: విశాఖ పశ్చిమ నియోజకవర్గం జోన్–5 జ్ఞానాపురం జోనల్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో బుధవారం ఎసెన్షియల్ సర్వీస్, పోలీసులు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకున్నట్లు రిటర్నింగ్ అధికారి హుస్సేన్ సాహేబ్ తెలిపారు. పోలీస్ పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 284గాను 255 మంది, ఎసెన్షియల్ సర్వీస్ పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 40 మందికి గాను 20 మంది సిబ్బంది తమ ఓటు వినియోగించుకున్నారు. గురువారం మిగిలివారంతా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని ఆర్‌వో హుస్సేన్ సాహేబ్ తెలిపారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి



ప్రచారంలో పాల్గొన్న బెహరా భాస్కరరావు

గోపాలపట్నం:జీవీఎంసీ 91, 92 వార్డుల్లో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రజలతో మమేకయ్యారు. కంపర పాలెం, నరసింహనగర్, ఏసీబీసీ కాలని, 91వ వార్డులో లక్ష్మీనగర్ ఈ బ్లాక్, రామకృష్ణానగర్, నేతాజి వీధిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశానని ఆడారి పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు.

డెవలప్‌మెంట్ వాచ్



పార్కులో ఆనందంగా గడుపుతున్న చిన్నారులు



52వ వార్డు జిందాల్ ఏర్పాటు చేసిన బల్లలు



జిందాల్ పార్కులో వ్యాయామం చేస్తున్న బాలికలు

ఉద్యానవనం.. ఆహ్లాదభరితం



60వ వార్డు గుల్లలపాలెం వుడాకాలనీలో రూ.50 లక్షలతో నిర్మించిన చిల్డ్రన్ పార్కు



పార్కులో వాకింగ్ ట్రాక్

నగర వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించి,వారి ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేసేలా ప్రభుత్వ ఆదేశాలతో జీవీఎంసీ ఆధ్వర్యంలో పార్కులను అభివృద్ధి చేశారు. పార్కుల్లో వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేయటంతో ఉదయం, సాయంత్రం వేళల్లో సమీప కాలనీల ప్రజానీకం పార్కులకు క్యూ కడుతున్నారు. వీకెండ్‌లో ఏ బీచ్‌కో, వుడా పార్కు వరకు వెళ్లాల్సిన శ్రమ లేకుండానే, అందుబాటులోనే కాలనీల్లో అందమైన పార్కులు దర్శనమిస్తున్నాయి. తెల్లవారు జామున, అదే విధంగా రాత్రి 8 గంటలకు పార్కులను తెరిచి ఉంచుతుండటంతో విద్యుత్ కాంతులు విరజిమ్మేలా ఎల్ఈడీ లైట్లు సైతం ఏర్పాటు చేశారు.

విశాఖ విద్య/ మల్కాపురం

ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించి..



నందమూరి నగర్‌లో ఓ హోటల్‌లో దోశ వేస్తున్న బెహరా భాస్కరరావు

గోపాలపట్నం: వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని పార్టీ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు పేర్కొన్నారు. బుధవారం 92వ వార్డు నందమూరినగర్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి ఆడారి ఆనంద్ కుమార్‌ను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స ఝూన్సీని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నేటి నుంచి నేషనల్ సైన్స్‌డే

గోపాలపట్నం: నేవల్ సైన్స్ అండ్ టెక్నాలజీ లేబొరేటరీ (ఎన్ఎస్‌టీఎల్)లో గురువారం నుంచి ఈ నెల 11 వరకు నేషనల్ సైన్స్‌డే నిర్వహించనున్నట్టు ఎన్ఎస్‌టీఎల్ ఉత్సవ కమిటీ చైర్మన్ కిషోర్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం ఎన్ఎస్టీఎల్‌లో ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరంలో పలు కళాశాలల విద్యార్థులు పాల్గొని ఎగ్జిబిషన్‌ను సందర్శిస్తారని తెలిపారు. అలాగే ఎన్ఎస్‌టీఎల్ టెక్నాలజీ పైన మల్టీ మీడియా ప్రెజెంటేషన్ ఉంటుందన్నారు. పలు కళాశాల విద్యార్థులు రూపొందించిన నమూనాల ప్రదర్శిస్తారన్నారు. ఉత్తమ ప్రదర్శనలకు శుక్రవారం బహుమతులు అందిస్తామని తెలిపారు.

ఉత్సాహంగా ప్రచారం



59వ వార్డు నక్కవానిపాలెంలో ప్రచారం చేస్తున్న దేవర అప్పలరాజుయాదవ్



ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఆడారి ఆనంద్‌కుమార్ మేనకోడలు రోహిణి

మల్కాపురం : ఎన్నికల సమయం దగ్గరపడుతున్న వేళ ప్రచారాలు హోరెత్తుతున్నాయి. 61వ వార్డు మల్కాపురంలో వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ మేనకోడలు రోహిణి పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సుధ, జేసీఎస్ కన్వీనర్ భోగవల్లి నాగభూషణం, ఎం.అప్పారావు, పార్టీ వార్డు అధ్యక్షుడు జీవీఎస్ఎన్ రాజు పాల్గొ న్నారు. అలాగే 59వ వార్డు పరిధి నక్కవానిపాలెం కొండప్రాంతంలో వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీయాదవ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు దేవర అప్పలరాజుయాదవ్, ఉరుకూటి బంగారాజుయాదవ్ ఆనంద్ కుమార్ గెలుపు కోరుతూ డోర్ టూ డోర్ ప్రచారాన్ని సాగించారు. 58వ వార్డులో వ్యవసాయ మార్కెటింగ్ బోర్డు డైరెక్టర్ చుక్క వరలక్ష్మి ప్రచారం చేశారు. 60వ వార్డు జవహర్ నగర్ వద్ద వార్డు కార్పొరేటర్ పి.వి.సురేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ప్రచారం చేశారు.

విశాఖ రాజధాని అయితే ఉత్తరాంధ్ర అభివృద్ధి

- ఎమ్మెల్సీ వరుదు కల్యాణి
- వెలమ సామాజికవర్గం ఆత్మీయ సమావేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వరుదు కల్యాణి



ఆడారిని సత్కరిస్తున్న వెలమ సామాజిక వర్గం నేతలు

గోపాలపట్నం: విశాఖ రాజధాని అయితే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి అన్నారు. బుధవారం రాత్రి గోపాలపట్నం కుమారి కల్యాణ మండపంలో వెలమ సామాజిక వర్గం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. విశాఖ రాజధాని అయితే ఉత్తరాంధ్ర నుంచి వలసలు ఉండవన్నారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పమన్నారు. రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు, పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు వంటివి నిర్మించారన్నారు. ఉద్దానంలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, ఈ ప్రాంత వాసులకు రక్షిత మంచి నీటి ఇంటింటికి అందించారని తెలిపారు. పేదల పక్షాన నిలిచిన జగన్‌మోహన్ రెడ్డికి అండగా ఉండాలని కోరారు. పశ్చిమలో ఎన్నో సేవలు అందించి అభివృద్ధికి దోహద పడిన ఆడారి నంద్ కుమార్‌ను, విశాఖ ఇంటి బిడ్డ, ఎంపీ అభ్యర్థి బొత్స ఝూన్సీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆడారి ఆనంద్ కుమార్‌ను వెలమ సంఘం సభ్యులు సత్కరించారు. వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బూర్లె గోపి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు, కార్పొరేటర్ ముఁవాణి, రొంగలి జగన్నాథం, పేడాడ రమణి కుమారి, గుణిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సైనికుల్లా పనిచేయాలి

- పోలింగ్‌కు ఇంకా ఐదు రోజులే గడువు
- ఆడారి ఆనంద్‌ను గెలిపించుకుందాం
- రమాకుమారి పిలుపు



మాట్లాడుతున్న పిల్లా రమాకుమారి



హాజరైన కార్యకర్తలు,అభిమానులు

మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డు ప్రాంత తగర, ఉప్పర ఆత్మీయ సమావేశం, వైఎస్సార్‌సీపీ పార్టీ క్యాడర్ సమావేశం బుధవారం నిర్వహించారు. పిలకవానిపాలెంలో వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశానికి యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్, పార్టీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సోదరి రమాకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుల వలే పని చేయాలన్నారు. పోలింగ్‌కు ఇంకా ఐదు రోజులు మాత్రమే ఉందని, పార్టీ శ్రేణులు, మద్దతు తెలిపేవారంతా అంకితభావం ఓటర్లను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాలన్న మెసేజ్ అందరికీ చేరాలా ప్రచారం చేయాలన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గణబాబు కుట్రలను తిప్పికొట్టాలన్నారు. ఓటర్లను టీడీపీ నేతలు ప్రలోభాలకు గురిచేస్తున్నారని, వాటిపై వైఎస్సార్‌సీపీ శ్రేణులు దృష్టిసారించి ఎక్కడికక్కడే చెక్ పెట్టాలన్నారు. వచ్చే ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయాలని, ఆడారి ఆనంద్‌ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ఎంపీ అభ్యర్థి బొత్స ఝూన్సీని మీరంతా ఆదరించి ఎంపీగా ఆమెకు అఖండ మెజార్టీ చేకూర్చాలని పిలుపునిచ్చారు. వార్డు కార్పొరేటర్ లావణ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి ఓటమి భయం

- అందుకే ప్రలోభాలకు తెగపడుతోంది
- డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్



ప్రచారంలో పాల్గొన్న పాల్గొన్న డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్

విశాఖ విద్య: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బుధవారం వార్డుల్లో విస్తృత ప్రచారం చేశారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఆడారి ఆనంద్ కుమార్, బొత్స ఝూన్సీ గెలుపు కోరుతూ ప్లకార్డులతో వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓటేయాలని పెద్ద ఎత్తున నినదించారు. అడుగడుగునా ప్రజల మద్దతు లభిస్తోంది. ఆనంద్‌కుమార్, బొత్స ఝూన్సీల తరుపున 52వ వార్డులో డిప్యూటీ మేయర్‌జియ్యాని శ్రీధర్, విశాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లా కృష్ణ ఆధ్వర్యంలో ప్రచారంలో దూసుకెళ్లొన్నారు. వార్డు పరిధిలోని ఓల్డ్ కరాస, న్యూ కరాస, గౌరీ నగర్, గణేష్ నగర్ ఏరియాల్లో పర్యటించి ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని కాలనీ వాసులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీకి వస్తున్న ప్రజాదరణతో టీడీపీ నాయకులకు ఓటమి భయం పట్టుకుందని, అందుకే ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారన్నారు. ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా, ప్రజలు సంక్షేమానికి పట్టం కడతారనే నమ్మకం ఉందన్నారు. సంక్షేమ పథకాలు అందుకున్న వారంతా కచ్చితంగా ఫ్యాను గుర్తుపై ఓటువేయాలని కోరారు. పోలింగ్ ఇక ఐదు రోజులు మాత్రమే సమయం ఉన్నందున, పార్టీక్యాడర్ అంతా ఎంతో అప్రమత్తంగా ఉండి, ఓటర్లందరినీ కలవాలన్నారు. సంక్షేమ పథకాలు గురించి వివరించి, మళ్లీరాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపాలన వచ్చేలా వారిని చైతన్య పరిచి, ఓటు అభ్యర్థించాలన్నారు. అందరికీ పార్టీ మేనిఫెస్టో అందించాలన్నారు. అదే సమయంలో టీడీపీ ప్రలోభాలకు అడ్డుకట్ట వేసేలా కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వార్డు అధ్యక్షుడు జియ్యాని మారుతీ, నాయకులు జి.రామకృష్ణ, శ్రీదేవి వర్మ, జియ్యాని విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మెచ్చేలా జగనన్న పాలన



62వ వార్డులో సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తున్న పిల్లా రమాకుమారి



40వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వార్డు కార్పొరేటర్ నాగేశ్వరరావు



63వ వార్డులో ఓట్లు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు

సింధియా : రాష్ట్రంలో విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఓ స్వర్ణయుగమని యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి అన్నారు. జీవీఎంసీ 62వ వార్డు పరిధి దుర్గానగర్ పోలింగ్ బూత్ నంబర్ 147 పరిధిలో వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు బల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని, పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజల స్థితిగతులను అధ్యయనం చేసి ఐదేళ్ల పాలన సాగించారన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రజలకు భరోసాగా నిలబడ్డారన్నారు. జగన్ అంటే ఓ నమ్మకం ఏర్పడిందని, అందుకే ఆయన మేనిఫెస్టోపై ప్రజలు పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్..ముఖ్యమంత్రి జగనన్న బాటలో నడుస్తున్నారని తెలిపారు. ఆడారిని మీరంతా ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె కోరారు. అలాగే ఎంపీ అభ్యర్థి బొత్స ఝూన్సీని అఖండ మెజార్టీతో గెలిపించి విశాఖను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు భీశెట్టి గణేష్, బూత్ కన్వీనర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం జగనన్న పాలన

దేశానికే ఆదర్శంగా ముఖ్యమంత్రి జగనన్న పాలన సాగిందని, పేదల బతుకులకు భరోసా ఇచ్చారని 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం 40వ వార్డు పరిధి ఏకేసీకాలనీలో ఓటర్లను కలిసి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్, ఎంపీ అభ్యర్థి బొత్స ఝూన్సీని గెలిపించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీకి ఓటు వేయండి

వచ్చే ఎన్నికల్లో పేదల ఆప్తుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఓటువేసి వైఎస్సార్‌సీపీని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని 63వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ పీలక రామ్మోహనరెడ్డి కోరారు. జీవీఎంసీ 63వ వార్డు పరిధి కాకరలోవ, చింతల్లోవ, క్రాంతినగర్ ప్రాంతాల్లో వార్డు అధ్యక్షుడు సోమాదుల సురేష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో రామ్మోహనరెడ్డి పాల్గొన్నారు. వార్డులో పాదయాత్రగా తిరుగుతూ ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో పార్టీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్, ఎంపీ అభ్యర్థి బొత్స ఝూన్సీని గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో నాయకులు సూరాడ పెంటారావు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ రక్షణలో జోక్యం చేసుకోండి

ఉక్కునగరం: సంక్షోభంలో ఉన్న స్టీల్‌ప్లాంట్ కోక్ ఓవెన్స్ బ్యాటరీల రక్షణ విషయంలో వెంటనే జోక్యం చేసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్ భట్ కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం మరోసారి లేఖ రాశారు. కన్వేయర్ బెల్ట్ ద్వారా గాని, వేరే పద్ధతిలో గాని స్టీల్‌ప్లాంట్‌కు బొగ్గు రవాణా చేయాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ.. ఇప్పటి వరకు అమలుకు నోచుకోకపోవడం ఆందోళనకరంగా ఉందన్నారు. పోర్టు యాజమాన్యం అక్కడి ఉద్యోగులతో చర్చలు పురోగతిలో ఉన్నాయని చెబుతూనే బొగ్గు రవాణాకు చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. బొగ్గు అందుబాటులో లేకపోవడం వల్ల ఉత్పత్తి తగ్గిందని,తమ సొంత లోడర్లు, డంపర్ల ద్వారా బొగ్గును తరలించడానికి అవసరమైన భద్రతను అందించాలని జిల్లా పరిపాలన వ్యవస్థను, పోలీసులను లేఖలో సీఎండీ అభ్యర్థించారు.

విశ్వబ్రాహ్మణులకు అండగా ఉంటాం

- ఆత్మీయ సమావేశంలో రమాకుమారి
- ఆడారికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి



హాజరైన విశ్వబ్రాహ్మణుల సంఘం సభ్యులు



సమావేశంలో మాట్లాడుతున్న పిల్లా రమాకుమారి, పీవీ సురేష్

మల్కాపురం : విశ్వబ్రాహ్మణులకు వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని, వారి సంక్షేమం కోసం కృషి చేస్తోందని యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి అన్నారు. నక్కవానిపాలెం పార్టీ కార్యాలయంలో బుధవారం పారిశ్రామిక ప్రాంత విశ్వబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీ య సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులతో ఇలా సమావేశం కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. విశ్వబ్రాహ్మణులకు అండగా వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ ఉన్నారని, ఆయనను గెలిపిస్తే మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుందన్నారు. మీరంతా ఆడారి ఆనంద్‌కుమార్‌ను ఆశీర్వదించాలని కోరారు. 60వ వార్డు కార్పొరేటర్ పి.వి.సురేష్ మాట్లాడుతూ ఆడారి ఆనంద్‌కుమార్ గెలుపునకు విశ్వబ్రాహ్మణులంతా సమష్టిగా కృషి చేయాలని కోరారు. పారిశ్రామిక ప్రాంత విశ్వబ్రాహ్మణులసేవా సంఘం ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.